ఇక వారం రోజులే

- ముగియనున్న సర్పంచుల పదవీకాలం
- పంచాయతీలకు ప్రత్యేకాధికారులే
- జాబితా సిద్ధం చేసిన ఉన్నతాధికారులు


గ్రామ పంచాయతీ భవనం

మోమిన్‌పేట: పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్నా ఆశావహులపై ఆశలపై రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు చల్లింది. పార్లమెంట్ ఎన్నికల తర్వాతే నిర్వహించనుందని పలువురు పేర్కొంటున్నారు. వారం రోజుల్లో పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియనుంది. ఉన్నతాధికారులు పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించేందుకు జాబితాలను తయారు చేస్తున్నారు. దాదాపుగా ప్రత్యేకాధికారుల గుర్తింపు పూర్తయింది. ఇక గ్రామ పంచాయతీల కేటాయింపులే మిగిలాయని అధికార వర్గాలు పేర్కొంటున్నారు. దీంతో సర్పంచుల పదవీ కాలం ముగుస్తుండడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఇంకా బిల్లులు రాలేదని సర్పంచులు వాపోతున్నారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో పంచాయతీ ఎన్నికలపై కొంత సమయం తీసుకొనే అవకాశం కన్పిస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ పంచాయతీ రాజ్ నూతన చట్టం ఏర్పాటు చేసి రెండుసార్లు ఒకే రిజర్వేషన్ ఉంటుందని పేర్కొనడంతో ప్రస్తుతం రిజర్వేషన్లపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో ఆవే రిజర్వేషన్ కొనసాగుతాయా.. లేక రొటేషన్ పద్ధతి తీసుకువస్తారా అనే సందేహంలో పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలపై ఎక్కడా పెదవి ఇప్పడం లేదు. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్‌లు 50శాతానికి మించకుండా నూతన పంచాయతీరాజ్ చట్టంలో మార్పు చేసింది. దీంతో బీసీ రిజర్వేషన్ కోటా 34శాతం నుంచి 23.81శాతానికి ప్రభుత్వం తగ్గించింది. ఎస్టీలకు 5.73, ఎస్సీలకు 20.46శాతం యథాతథంగా కొనసాగించింది. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం పెంచుతామని పేర్కొన్నా దరిమిలా కొంత స్పష్టత రావాల్సి ఉందని పలువురు అంటున్నారు. రిజర్వేషనులు మారితే ఎలా ఉంటాయన్న చర్చ గ్రామాల్లో జరుగుతుంది. అన్నా.. నేనుంటా.. ఇసారి సర్పంచ్ పదవికి పోటీ చేయాలని అనుకొంటున్నానని ఇలా పలువురు గ్రామాల్లో ప్రచారం చేసుకుంటున్నారు. ప్రత్యేకాధికారుల పాలన కొనసాగేందుకు మార్గం సుగమం కావడంతో ఆశావహులు నిరుత్సాహంలో పడ్డారు. ఊపు మీద ఉన్న ఆయా పార్టీల నాయకులు, ఆశావహులు ఇంకా సమయం ఉందని అప్పుడు చూసుకుందాంలే అంటు ఎవరి పనిలో వారు నిమగ్నమైనట్లు తెలుస్తుంది.

ఎయిడ్స్‌వ్యాధిపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

అనంతగిరి: ఎయిడ్స్ నిర్మూలనకు కళాజాత బృందం ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం ఆటపాటలతో ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నిర్మూలన, జాగ్రత్తలపై తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లింగస్వామి, దివ్య దిశ స్వచ్ఛంద సంస్థ ప్రోగాం మేనేజర్ అనురాధ, డేటా మేనేజర్ విజయ, అనిత, లలిత, సురేఖ, అస్మా, గీత, సక్కమ్మ, సీనియర్ కళాకారులు రాజకీయవేత్త రాజలింగం, కళాజాత బృందం టీం లీడర్ లింగయ్య, కొంగర సైదులు, శ్రీరాం, వాణి పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

పరిగి: ప్రతి ఒక్కరు ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని వైఆర్‌జీ కేర్ సూపర్‌వైజర్ రాములు అన్నారు. బుధవారం మండలంలోని నస్కల్ గ్రామంలో ఎయిడ్స్ కంట్రోలర్ సొసైటీ ఆధ్వర్యంలో వైఆర్‌జీ కేర్ సహకారంతో హెచ్‌ఐవీపై అవగాహన, పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..


పరీక్షలు చేస్తున్న వైఆర్‌జీ కేర్ సిబ్బంది

ఎయిడ్స్ మహమ్మారితో బారిన ఎవరూ పడొద్దన్నారు. అనేక కారణాలతో ఎయిడ్స్ బారిన పడేందుకు అవకాశాలు ఉన్నాయని కావునా పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని వ్యాధిగ్రాస్తులు వాడిన సూదులను వాడకూడదని, హెయిర్ కట్టింగ్ షాపుల్లో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం లక్ష్మి, ఆశ వర్కర్ అస్మ ,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించాలి

ఆర్డీఓ శ్రీనివాస్


తహసీల్దార్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్

తాండూరు టౌన్ : నేడు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా అన్ని మండల కేంద్రాల్లో ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించాలని తాండూరు ఆర్డీఓ శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు బుధవారం ఆయన తన కార్యాలయంలో నియోజకవర్గంలోని తహసీల్దార్లతో సమావేశమయ్యారు. ఓటర్లలో చైతన్యం తీసుకురావడంలో భాగంగా రేపు విద్యార్థులచే ర్యాలీలు, మానవ హారం నిర్వహించాలన్నారు. అలాగే ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించాలన్నారు. కార్యక్రమంలో ఏఓ మహేష్‌గౌడ్, తహసీల్దార్లు తారాసింగ్, మునీరుద్దీన్, వెంకటస్వామి, కిషన్, ఆశాజ్యోతి, డిటి చాంద్‌పాషా పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

కొడంగల్ రూరల్ : పట్టణంలోని కడా కార్యాలయంలో బుధవారం దళిత బహుజన గ్రామిక యూనియన్(డీబీఎస్‌యూ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు ఆధ్వర్యంలో ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీబీఎస్‌యూ అధ్యక్షుడు జె.వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న, కోశాధికారి పల్లెవీరేశ్, సంఘం నాయకులు పి.అంజిలయ్య, ఎం.వెంకటమ్మ, శేఖర్, బి.శకనప్ప, స్టేట్ కమిటీ మెంబర్ తమ్మప్ప పాల్గొన్నారు.

గొల్ల చెరువును కాపాడండి

కౌన్సిలర్ లలిత


ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ లలిత

తాండూరు టౌన్ : పట్టణంలోని గొల్ల చెరువును కబ్జారాయుళ్ల నుంచి కాపాడాలని 23వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అంతారం లలిత ఆర్డీఓ శ్రీనివాస్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. గొల్ల చెరువు పరిధిలోని సర్వే నంబర్ 108కి చెందిన ప్రభుత్వ భూమిని కొందరు కబ్జారాయుళ్లు కాజేయాలని యత్నిస్తున్నారని ఆరోపించారు. రాత్రి వేళల్లో ఈ భూమిలో తవ్వకాలకు పాల్పడుతున్నారన్నారు. వెంటనే వారి నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

నూతన ఎస్‌ఐకి సన్మానం


ఎస్‌ఐను సన్మానిస్తున్న నాయకులు

బొంరాస్‌పేట: మండలానికి బదిలీపై వచ్చి విధుల్లో చేరిన ఎస్‌ఐ ఎండీ రవూఫ్‌ను బుధవారం తుంకిమెట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానం చేశారు. గౌరవపూర్వకంగా శాలువాలతో పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఉమ్మడి బొంరాస్‌పేట మండలంలో శాంతి భద్రతలు కాపాడుతూ ప్రజాపోలీస్‌గా ఉండాలని కోరారు. ఎస్‌ఐని సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆనందచారి, మైనార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండీ రఫీ, ఎండీ అలీ, రాజు, రమేశ్ తదితరులున్నారు.

పార్టీకి యువతే పట్టుగొమ్మలు

కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు బస్వరాజ్


గ్రామ కమిటీ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేస్తున్న బస్వరాజ్

యాలాల: క్షేత్రస్థాయిలో పార్టీకి యువతే పట్టుగొమ్మలని కాంగ్రెస్ పార్టీ యూత్ యా లాల మండల అధ్యక్షుడు ఆవుల బస్వరాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అచ్యుతాపూర్, పగిడియాల, అన్నసాగర్, బాణాపూర్, అడాల్‌పూర్ గ్రామాల్లో యువజన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో పార్టీ బలోపేతానికి కమిటీలు ఎంతో కీలకమన్నారు. రాష్ట్రస్థాయిలో నేడు(గురువారం)నగరంలో జరగనున్న బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, నవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

క్రీడలపై మక్కువ చూపాలి

ప్రధానోపాధ్యాయుడు లాల్యానాయక్


విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న లాల్యానాయక్

దోమ : క్రీడలపై విద్యార్థులు మక్కువను పెంచుకోవాలని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లాల్యానాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడాపోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులకు ఆటల పోటీలతో పాటు వ్యాసరచన , చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఈ నెల 26వ తేదీన బహుమతులను ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేందర్ బహదూర్, గోపాల్, బీమ్యానాయక్, వాణి, విజయలక్ష్మి, శ్రీలత, శ్రీనివాస్, అమృత, బాలమణి, శాంతి, మల్లేశం, కిరణ్, నర్సింహులు, సీఆర్‌పీ రెడ్యానాయక్ పాల్గొన్నారు.

బాలిక చదువు భవిష్యత్‌కు వెలుగు

బొంరాస్‌పేట: బాలిక చదువు భవిష్యత్‌కే వెలుగునిస్తుందని రామకృష్ణ సేవా సమితి సభ్యులు అన్నారు. బుధవారం దుద్యాల మండల పరిధిలోని చెట్టుపల్లి తండా కేజీబీవీలో రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు. సమాజంలో బాలికలపై వివక్ష , బాల్యవివాహాలను నివారించాలన్నారు. ప్రతి బాలికల చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. ఉన్నత శిఖరాలకు ఎదిగి బాలికా విద్యాలయాలను రామకృష్ణ విద్యామందిరాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఇందులో రామకృష్ణ సేవాసమితి కేవీఎం వెంకట్, ఎంఈఓ రాంరెడ్డి, టీవీవీ నాయకులు రవీందర్‌గౌడ్, గోపాల్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

కొడంగల్ రూరల్ : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవీంద్రయాదవ్, తెలంగాణ విద్యా వంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, ఎంఈఓ రాంరెడ్డి అన్నారు. రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ.. బాలికల చదువు సమాజానికి వెలుగని, సమాజంలో స్త్రీ పురుషుల అసమానతలు తొలగాలన్నారు. అనంతరం ఇటీవల స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రవీంద్రయాదవ్

ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద జీవితం యువత ఆదర్శంగా తీసుకొని భావితరాలకు దిశానిర్దేశం చేయాలన్నారు. బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఆనంద్ బ్రదర్స్, కేవీఎం వెంకట్, గౌరారం గోపాల్, ఉపాధ్యాయులు గోపీనాథ్, మహిళలు పాల్గొన్నారు.

గాజులకుంటతండాలో

బొంరాస్‌పేట: మండల పరిధిలోని గాజులకుంట అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ చిన్నారులు, బాలికలు, మహిళలు తండాలో ర్యాలీ నిర్వహించారు. బాలికలను ఉన్నతంగా చదివించాలని, వివక్షత చూపరాదన్నారు. బాలికల విద్య కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు బాలికలకు అందివ్వాలని సూచించారు.


పెద్దేముల్: మారేపల్లి కేజీబీవీలో ..

పెద్దేముల్‌లో..

బాలల సంక్షేమ సమితి, మిషన్ వాత్సల్య పథకం ఆధ్వర్యంలో బుధవారం పెద్దేముల్ మండల మారేపల్లి కస్తూర్బా గాంధీ గురుకుల (కేజీబీఎస్) పాఠశాలల్లో జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరుపుకొన్నారు. ముఖ్యఅతిథులుగా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వెంకటేశ్, సభ్యులు ధనసిరి, ప్రకాష్, సంగమేశ్వర్ , కేజీబీఎస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ సిబ్బంది లక్ష్మన్, వనమాల, వీరమ్మతో పాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ , బాలురు, బాలికల మధ్య అసమానతలను దూరం చేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. 2008లో మహిళ, శిశు అభివృద్ధి మంత్రి శాఖ తీసుకున్న చొరవ కారణంగా ప్రతి ఏడాది నేషనల్ గర్ల్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కేజీబీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సత్వర సేవలందించాలి


వాహనంలోని రికార్డులు పరిశీలిస్తున్న పాపయ్య

కుల్కచర్ల: ప్రమాదంలో 108ను సంప్రదించిన వారికి సత్వరం వైద్య సేవలందించాలని వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వసంత పాపయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 108 వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 108కు సమాచారం అందిన వెంటనే బాధితుల దగ్గరికి వెళ్లి వారికి సహాయంగా నిలవాలన్నారు. వైద్యం అందించే క్రమంలో నిబంధనలు పాటించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. 108 సేవలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. 108లో వైద్య సదుపాయాలు, పరికరాలు, రికార్డులు, మందులు తదితర అంశాలలో తగు జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఈఎంఈ విఘ్నేశ్వర్, ఈఎంటీ నరేష్, పైలట్ నర్సింలు పాల్గొన్నారు.

ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలిగా లక్ష్మి

కొడంగల్ రూరల్ : ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలిగా మండలంలోని హస్నాబాద్ గ్రామ పంచాయతీకి చెందిన లక్ష్మి ఎంపికయ్యారని ఆ గ్రామ సర్పంచు పకీరప్ప పేర్కొన్నారు. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్తను వేరు చేయడంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం నుంచి 5గురిని ఎంపిక చేసిందని తెలిపారు. హస్నాబాద్ పంచాయతీ నుంచి లక్ష్మి ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. 26వ తేదీన కార్మికురాలు లక్ష్మి ప్రధానమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు.



యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

కుల్కచర్ల: చౌడాపూర్ మండల యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చౌడాపూర్ మండలంలోని మందిపల్ ఉన్నత పాఠశాల పరిధిలో సంఘం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.


రవికుమార్


చంద్రశేఖర్

మండల అధ్యక్షుడిగా జి.రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. చంద్రశేఖర్‌లను నియమించారు. ఈ సందర్భంగా రవి, చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలపై అందరితో కలిసి పోరాటం చేస్తామని, అలాగే మండలంలో విద్యావ్యవస్థ ఉన్నతికి తమవంతు కృషి చేస్తామన్నారు.

నేడు విద్యార్థుల ర్యాలీ

కొడంగల్ : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు గురువారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంఈఓ రాంరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల హెడ్‌మాస్టర్లు, ప్రిన్సిపాల్స్ ర్యాలీలో పాల్గొనాలని కోరారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ ఉంటుందన్నారు. 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులను మాత్రమే తీసుకొని రావాలన్నారు. పాఠశాల బ్యాండు బ్యానర్‌తో పాల్గొనాలని కోరారు.

నేడు హోండా సిటీ కారు వేలం

కొడంగల్ : పట్టణంలోని ఆబ్కారీ కార్యాలయంలో హోండాసిటీ కారును గురువారం ఉ.11 గంటలకు వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ సైదులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌డీపీసీ కేసులో పట్టుబడిన హోండా సిటీ మోటార్ కారు ఎంహెచ్ 30ఎల్ 8491ను వేలం వేస్తున్ననట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న వారు ఐదు వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం

పరిగి: ఎంతో మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేవారే డ్రైవర్లని పరిగి సీఐ వెంకటరామయ్య అన్నారు. బుధవారం డ్రైవర్స్ డే సందర్భంగా పరిగి ఆర్టీసీ డిపోలోని ఉత్తమ డ్రైవర్లను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీకి డ్రైవర్లు వెన్నెముక లాంటివారన్నారు. ఇంధనాన్ని పొదుపు చేస్తూ బస్సులోని సీట్లను ప్రయాణికులతో నింపి సంస్థకు ఆదాయాన్ని తీసుకువస్తున్నా రన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ప్రమాదాలను సున్న శాతానికి తీసుకురావాలని సూచించారు. ప్రతి ఒక్క డ్రైవర్ సమయపాలనతో పాటు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం కరుణశ్రీ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సోమలనాయక్, డ్రైవర్లు పాల్గొన్నారు.



డ్రైవర్లను సన్మానిస్తున్న సీఐ

శ్రీవారిసేవలో మహిళా భక్తులు


శ్రీవారి సేవలో జిల్లా మహిళా భక్తులు

బొంరాస్‌పేట: జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళా భక్తులు టీటీడీలో నాలుగురోజులుగా సేవలందిస్తున్నారు. వికారాబాద్‌కు చెందిన భాగ్యలక్ష్మి, సునిత, విజయ, జ్యోతి, రాములమ్మతో పాటు 20మంది మహిళలు నవాబ్‌పేట మండలం చించల్‌పేటకు చెందిన సింగిడి లక్ష్మి, బొంరాస్‌పేట మండలం రేగడిమైలారానికి చెందిన వసంత, నాగమణి, అమృతమ్మ, కిష్టమ్మ, వెంకటమ్మ, అనంతమ్మ, చెన్నమ్మ తదితరులు శ్రీవారి సేవలో ఉంటూ వంటశాల, శ్రీవారి పూలమాల, పుస్తకశాల, దేవాలయం తదితర ప్రదేశాల్లో సేవలందిస్తున్నామని చెప్పారు. ఆర్గనైజరు ప్రభావతి తదితరులున్నారు.

పశువైద్యులపై సభ్యుల ఆగ్రహం


మాట్లాడుతున్న కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

- సమస్యల పరిష్కారంలో అధికారుల విఫలం
- ఎంపీటీసీలు, సర్పంచుల ఆగ్రహం
- ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో మండల సమావేశం
- కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి హాజరు

కొడంగల్: మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు అభివృద్ధికి సహకరించాలని (కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ) కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. గ్రామాల వారీగా ఉన్న సమస్యలను చెప్పాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తే నిధులు మంజూరు అవుతాయన్నారు. కొడంగల్‌కు మంచి రోజులు వచ్చాయని సమస్యలు పరిష్కరించుకోడానికి సమష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సభలో పలువురు సర్పంచులు వారి అభిప్రాయాలు చెప్పారు. ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను వివరించారు. రైతులకు మేలు జరగాలంటే పాలశీతలి కేంద్రం ఏర్పాటు చేయాలని పాల ఉత్పత్తిని పెంచాలని ఇందనూర్ సర్పంచు బాల్‌రెడ్డి అన్నారు. పశు వైద్యం పేరుతో రైతుల దగ్గర సంబంధిత సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. హస్నాబాద్ సర్పంచు పకీరప్ప మాట్లాడుతూ... గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. అలాగే పర్సాపూర్ సర్పంచు అంజద్ మాట్లాడుతూ. మధ్యాహ్న భోజన మహిళలకు బిల్లులు రావడం లేదన్నారు. ఎంఈఓ రాంరెడ్డి మాట్లాడుతూ.. మండల పరిధిలోని బుర్జుఖాన్‌పల్లి, తుపాకుల తండాలో ప్రాథమిక పాఠశాలలు మూత పడ్డాయని వాటిని తెరిపించే ప్రయత్నం చేయాలని కోరారు. ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి సమాధానం ఇస్తూ.. తీర్మానం చేసి కలెక్టర్‌కు పంపిద్దామన్నారు. గొర్రెల పంపిణీ విషయంపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంటుందన్నారు. గ్రామాల్లో పశువైద్యం పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న వారిపై అధికారులకు ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయకుమార్, ఎంపీడీఓ పాండు, ఎంఈఓ రాంరెడ్డిలతో పాటు మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా శివకుమార్



నవాబుపేట: పీఆర్టీయూ నూతన మండల కమిటీని బుధవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడిగా గోపాల్‌రెడ్డి, వనిత, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యుడిగా విట్టల్, ప్రవీణ్, గోవిందమ్మ, రాజేశ్వరిలను అనుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న జిల్లా కమిటీకి మండలంలోని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడతానని ధీమా వ్యక్తం చేశారు.

హెల్త్ క్యాంపులతో ప్రయోజనం

కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి

దోమ: ఉచిత హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగించుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 28న పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రజలకు డాక్టర్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయనున్నారని అన్నారు.ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్‌ఆర్ మెడికల్ కళాశాల వైద్యులు ఉ. 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత మెడికల్ వైద్య సేవలు అందించనున్నారని చెప్పారు. రోగులు సకాలంలో హాజరై పరీక్షలు చేయించుకుని మందులను తీసుకోవాలన్నారు.

